# అన్వేషణకు వేళాయె..!

## మరికొన్ని కథలు

రావులపాటి సీతారాంరావు

ఎమెస్కో

**ఇందులో....**


| | |
|---|---|
| అన్వేషణకు వేళాయె..! | 7 |
| పండిన కల | 89 |
| కర్తవ్యమే సాహసం | 94 |
| మొలకెత్తిన 'సాహసం' | 100 |
| పెళ్లి జాతకం | 106 |
| పెళ్లి టపాసు | 117 |
| 'స్కూలు వద్దు తాతా!' | 124 |
| ప్రేమకు ఆసరా | 129 |
| జ్ఞాపకం | 137 |
| వీడని బంధం | 140 |
| ఎస్.ఐ. పనితనం | 146 |

# అన్వేషణకు వేళాయె..!

"నేను కాశీ వచ్చింది యీ భవబంధాల నుంచి విముక్తుణ్ణి కావటానికి. మళ్ళీ యీ లంపటంలోకి దిగటానికి కాదు! దయచేసి నన్ను వదులు! యీ పాశబంధంలోకి మళ్ళీ నన్ను లాగకు".

గౌరీప్రసాద్ కుండబద్దలు కొట్టినట్లు చెప్పాడు. ఆ యిరుకు గదిలో అతని మాటలు ప్రకంపనలు సృష్టించినంతపని చేసాయి.

రంజిత స్థాణువయింది. అందమైన ఆమె వదనంలో నిరాశ చోటు చేసుకుంది. మెత్తగా ఆమె "మీరు నన్ను అపార్థం చేసుకుంటున్నారు. యీ వయసులో మీరు నా మోహవలయంలో చిక్కుకోవాలని నేను ఆశించటం లేదు. నాకు యింకా పాతికేళ్ళు కూడా నిండలేదు. మీరు అరవయ్యవ పడిలో పడ్డారు. కోరికతో నేను మిమ్మల్ని కోరుకోవటం లేదు." అని చెప్పగానే సూటిగా తలెత్తి ఆమెను చూసాడు.

పేలవంగా నవ్వుతూ "మరి దేన్ని చూసి నన్ను కోరుకుంటున్నావు?" అని అడిగాడు. అప్పటికే పొద్దు వాటారింది చీకటి తెరలు ఆ చిన్న గదిని నీడల్లా ఆక్రమించుకున్నాయి.

రంజిత లైటేస్తూ అంది "కాశీలో మీతో పరిచయం అప్రయత్నంగా జరిగింది. ఆనాడు రైల్వే స్టేషనులో ఒక మూల మీరు పడివున్నప్పుడు మానవతా దృక్పథంతో మీకు చేయూతనిచ్చాను. ఆ క్షణాన మీలాంటి వ్యక్తి నా జీవితంలోకి